విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

బుధవారం 19 మార్చి, 2025 | 4 పేజీలు

జిల్లా రైతాంగ సమస్యలపై అమరావతిలో

మంత్రుల సమీక్ష

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లాలో రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడంపై అమరావతిలో రైతు ఇబ్బందులపై

తరువాయి 2లో

ఇఫ్కో చైర్మన్, సీఈవోను కలిసిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: జిల్లాకు తలమానికమైన ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. జిల్లా సమగ్రాభివృద్దే లక్ష్యంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు తెచ్చేలా ప్రయత్నాలు

తరువాయి 2లో

అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి: కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర, నెల్లూరు(కలెక్టరేట్): ఎస్‌సి, ఎస్‌టిలపై వివక్ష, హింస, అణచివేత వంటి అమానుష చర్యలను నిరోధించేందుకు ఉద్దేశించిన చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్పీ కృష్ణకాంత్ తో కలసి కలెక్టర్ జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు మురళీ కృష్ణ యాదవ్, ప్రవల్లిక, శ్రీరాములు, ప్రభాకర్, సాయి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వసతి గృహాల్లోని పిల్లల చేత పనులు చేయిస్తున్నారని, గతంలో బుచ్చి వసతి గృహంలో జరిగిన అవకతవకలపై చర్యలు లేవని, నెల్లూరు నగరంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం పురోగతిలో లేదని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఏదైనా సమస్యపై కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వెళితే ఆయా కేసుల వివరాలు అందించడం లేదని, అలాగే కేసులను వాదించటంలో పబ్లిక్ ప్రాసెక్యూటర్ సరిగా స్పందించే విదంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కేసులకు హాజరయ్యే వారికి రవాణా భత్యం చెల్లించాలని, అలాగే పోలీసులు చార్జిషీట్లు వేయకపోవడంతో ఎక్కువకాలం జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ఎస్టీలకు ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని సమావేశం లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశంను ప్రతి మూడు నెలలకొకసారి తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అంతకంటే ముందుగానే డివిజన్ స్థాయిలో కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లోని పిల్లలతో వివిధ రకాల పనులు చేయిస్తున్న వార్డెన్లు, ఇతర ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు సైతం నమోదు చేయ వచ్చన్నారు.. అలాగే ఎస్‌టి లకు ఆధార్ కార్డులు ఇప్పించేందుకు మండలాల వారీగా ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, తోట పల్లి గూడూరు మండలంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా 450 కార్డులు ఇవ్వగలిగామని, ఇతర మండలాలలో కూడా ఇదే తరహాలో డ్రైవ్ చేపట్టి త్వరలో ఆధార్ కార్డు లేని ఎస్సీ ఎస్టీలకు ఆధార్ కార్డులు అందజేస్తామన్నారు. అదేవిధంగా 2024-25 లో ఆర్థిక సంవత్సరంలో 146 మంది ఎస్సీ, ఎస్టీ భాధితులకు 2 కోట్ల 63 లక్షల నష్టపరిహారం అందించామని, మరో 24 మందికి 28 లక్షల ఇరవై ఐదు వేలు చెల్లింపులు చేసేందుకు ప్రక్రియ పూర్తి అయిందని,మరో 8 లక్షలు చెల్లింపు చేయ వలసి ఉందన్నారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుల వివరాలను అన్ని పోలీసు స్టేషన్‌లకు, తహసీల్దార్ కార్యాలయాలకు పంపించాలని సూచించారు. సభ్యులు వసతి గృహాల నిర్వహణపై లేవనెత్తిన సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డిడికు సూచించారు. జిల్లాలో నమోదైన కేసులు, తీసుకున్న చర్యలను జిల్లా ఎస్‌పీ కృష్ణ కాంత్ సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్ఓ ఉదయభాస్కర్ రావు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఆర్‌డిఓలు సన్నీ వంశీ కృష్ణ,అనుష పోలీసు అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఆక్రమణల తొలగింపు ఎప్పుడు.?

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: ఇరిగేషన్ ఆక్రమణల తొలగింపు ఎప్పుడు లేఅవుట్లలో కబ్జాకు గురైన కాలువలు, ఇరిగేషన్ పొరంబోకు స్థలాలు ప్రజాపయోగ అవసరాలకు10 శాతంఖాళీ స్థలంలేకుండా నేలేఅవుట్ల ఏర్పాటు చేశారు. అనిఅసెంబ్లీలో మాట్లాడిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. నెల్లూరు జిల్లాలోని పలు లేఅవుట్ల ఏర్పాటు సందర్భంగా కాలువలకు బఫర్ వదలకపోగా ఆ కాలువలతో పాటు ఇరిగేషన్స్థలాలను కూడా ఆక్రమించేస్తున్నారు కళ్ల ముందే ఇరిగేషన్ స్థలాలుఆక్రమణకు గురవుతున్నా సంబంధిత అధికారులతో పాటు రెవెన్యూ శాఖ పట్టించుకోవడం లేదు రైతుల అవసరాల కోసమే పని చేయాల్సిన ఇరిగేషన్ అధికారులు ఆ అంశాన్ని విస్మరిస్తున్నారు. తోటపల్లి గూడూరు మండలానికి ప్రధాన సాగునీటి వనరు అయిన కోడూరు కాలువ ఆక్రమణకు గురైందివరిగొండ పంచాయతీలోని రావూరువారి కండ్రిగలో 2 ఎకరాల విస్తీర్ణంలోని కాలువలను పూర్తిగా లేఅవుట్‌లో కలిపేసుకున్నారు. వెంకటాచలం మండలం చెముడుగుంట పరిధిలో జాతీయ రహదారి పక్కనే లేఅవుట్లలో కాలువలు ఆక్రమణకు గురయ్యాయి.

2లో

సీఎం చంద్రబాబుకి ఢిల్లీలో స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: వివిధ కార్యక్రమాల నిమిత్తం ఢిల్లీ చేరుకున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతం పలికారు. మంగళవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈ సందర్భంగా సీఎంకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎంపీ వేమిరెడ్డిని ఆప్యాయంగా పలకరించారు.

వాట్సాప్ గవర్నెన్స్‌తో పారదర్శక పాలన

శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. మంగళవారం ఆమె శాసనసభలో మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రభుత్వం ప్రజలకు

2లో

కిడ్నీలను అశ్రద్ధ చేయొద్దు: మెడికవర్ వైద్యులు

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: శరీరం మొత్తానికి ఎంతో ముఖ్యమైన రక్తాన్ని శుద్ధిచేసే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని నెల్లూరు మెడికవర్ సూ పర్ స్పెషాలిటీ హాస్పిటల్ యూ రాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ గోకుల్ నచికేథ్, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మాధవ్ దేశాయ్ సూచించారు. ప్రపంచ కిడ్నీ మాసోత్సవం సందర్భంగా మంగళవారం వారు హాస్పిటల్ లో మీడియాతో మాట్లాడారు. ముందుగా యూరాలజిస్ట్ డాక్టర్ డాక్టర్ గోకుల్ నచికేథ్ మాట్లాడుతూ రక్తాన్ని వడపోసే కిడ్నీలు దెబ్బతింటే దాని ప్రభావం శరీరమంతా ఉంటుందని, వివిధ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. కిడ్నీకి సమస్య తలెత్తిన వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమయ్యే అవకాశం ఉందని అన్నారు. కాళ్లలో వాపు, నిరంతరం అలసటగా ఉండటం లాంటి లక్షణాలు కిడ్నీ వ్యాధులకు సూచికలని పేర్కొన్నారు. అనేక మందికి ఎలాంటి లక్షణాలు లేకుండా కూడా కిడ్నీ వ్యాధులు బయటపడుతున్నాయని, షుగర్ లేని వారికి కూడా కిడ్నీ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని డాక్టర్ గోకుల్ నచికేథ్ హెచ్చరించారు. మెడికవర్ సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మాధవ్ దేశాయ్ మాట్లాడుతూ భారతదేశంలో దీర్ఘకాలిక కిడ్నీల వ్యాధులు క్రమంగా పెరుగుతున్నాయని, గత దశాబ్ధంలో వేలాది మంది మరణానికి కిడ్నీ వ్యాధులు కారణమయ్యాయని చెప్పారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు ఎక్కువగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న వారు కిడ్నీ రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

2లో

ఫిషరీస్ జెడి ఆదేశాలు భేఖాతర్

సోమశిల ప్రాజెక్టులో కొనసాగుతున్న అలవి వలల వేట

విశాలాంధ్ర - అనంతసాగరం: మండలంలోని సోమశిల ప్రాజెక్టు జలాశయంలో లోతట్టు ప్రాంతాల్లో కొందరు మత్స్యకారు లు యధావిధిగా అలవి వలలు వేస్తూ మత్స్య శాఖ అధి కారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ మత్స్య సంపదను దోచుకుం టున్నారు. దాంతో సాంప్రదాయ వలలు వేసి చేపలు పట్టుకుం టున్న మత్స్యకారులు జీవనోపాధి కోల్పోతూ ఉన్నామని లబోదిబో మంటున్నారు. వివరాల్లోకెళితే సోమశిల ప్రాజెక్టు జలాశయంలో ప్రభుత్వం అలవి వలల వేట నిషేధించిన విషయం తెలిసిందే. చిన్నచిన్న వలలు వేసి చాపలు పట్టుకొని మత్యకారులు ఎక్కువ మంది జీవించాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే అందుకు విరు ద్ధంగా కొంతమంది ఇతర జిల్లాల నుంచి సోమశిలకు వచ్చి అలివివలలు వేస్తూ ప్రతిరోజు టన్నుల కొలది చేపలను పట్టి లక్షల రూపాయలు దోచుకుంటున్నారని స్థానిక మత్స్యకారుల ఆరోపిస్తు న్నారు. మత్స్యకారుల ఫిర్యాదు మేరకు ఇటీవల మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు ప్రాజెక్టు వద్దకు వచ్చి జలాశయంలో పరిశీలించి అలవి వలలు వేస్తూ చేపలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించి వెళ్లిన విషయం విధితమే. అయితే వారం తిరక్క ముందే మళ్లీ జలాశయంలో అలవి వలలు వేస్తున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలీస్ అధికారులు మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ చేపల వేట కొనసాగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ఈ ప్రాంత మత్స్యకారుల జీవనోపాధికి గండిపడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను అప్రమత్తం చేయాలని అలవి వలలు వేస్తున్న మత్స్యకారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- మత్స్య శాఖ కార్యాలయంలో ఖాళీగా ఇన్స్పెక్టర్ పోస్ట్

సోమశిల ప్రాజెక్టు వద్ద మత్స్య శాఖ ఇన్స్పెక్టర్ పోస్ట్ ఖాళీగా ఉన్న అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోలేదని అందువల్ల అక్రమ చేపల వేటకారులు యథేచ్ఛగా అలవి వలలు వేట కొనసాగిస్తున్నారని స్థానిక మత్స్యకారులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద ఇన్చార్జి గా ఐదేళ్లుగా మత్స్యశాఖ కావలి ఏడి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందువల్ల అలవి వల్లలు వేస్తున్న మత్స్యకారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లా రైతాంగ సమస్యలపై అమరావతిలో మంత్రుల సమీక్ష

మొదటి పేజీ తరువాయి..

చర్చించిన మంత్రులు నాదెండ్ల మనోహర్, ఎన్ఎండీ ఫరూక్, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి ప్రధానంగా బీపీటీ పంట పండించిన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, కనీస మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని బుధవారం నెల్లూరు కలెక్టర్‌తో పాటు జిల్లా ప్రత్యేక అధికారితో సమీక్ష నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించిన జరిగిందని సమావేశంలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావ్యా కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నేడు అగ్రిగోల్డ్ బాధితుల చలో విజయవాడ

మొదటి పేజీ తరువాయి..

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: అగ్రిగోల్డ్ బాధితులందరూ ఈ కన్నీటి పాదయాత్రలకు తరలిరావాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ %డ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అగ్రిగోల్డ్ కంపెనీ 8 రాష్ట్రాల్లో 32 లక్షల మంది నుండి 7వేల కోట్ల మేరకు వివిధ రూపాల్లో డిపాజిట్లు సేకరించి బోర్డు తిప్పేసి జనవరి 5 కి 10 సంవత్సరాలు నిండాయని, బాధితులు ఈ కాలంలో ఒక ఏపీలోనే 650 మంది ఆత్మహత్యలకు, గుండెపోట్లకు, అసహజ మరణాలకు గురై ప్రాణాలు విడిచారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వం.. కంపెనీ మోసం...వెలుగు చూసిన వెంటనే మా అసోసియేషన్ ఆందోళనకు స్పందించి కోట్లాది రూపాయల భూములను, స్థలాలను హాయ్ లాండ్ ఇతర వ్యాపార సంస్థలను అటాచ్ చేసిందనిచనిపోయిన 142 మందికి5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేసియో ఇచ్చిందని, డిపాజిట్లు తిరిగి ఇప్పించటంలో తాత్సారం చేసి విఫలమైందని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం వారం రోజుల్లో 1182 కోట్లు ఇస్తానని, 6 మాసాల్లో పూర్తి న్యాయం చేస్తామని, మరణించిన వారికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియో పువ్వుల్లో పెట్టి ఇంటికి పంపుతామని చెప్పి, ఓట్లు పొంది,906 కోట్లతో మమ అనిపించి నమ్మిన బాధితులకు మోసగించిందని ముప్పాళ్ళ ఆవేదన వ్యక్తం చెందారు. నేటి టిడిపి ప్రభుత్వం సమస్య పరిష్కరించడానికి సానుకూలంగా ఉన్న గత 9 మాసాల్లో ఖచ్చితమైన ఒక్క నిర్ణయం కూడా చేపట్టకపోవడం ఆక్షేపనీయమని అన్నారు. మా మేనిఫెస్టో లో ఆస్తులమ్మి న్యాయం చేస్తామన్న టిడిపి కూటమి ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడం, ప్రత్యేక కమిటీని నియమించకపోవడం, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయకపోవడం, నెల్లూరు జిల్లాల్లో అగ్రిగోల్డ్ ఆస్తులను నిలువునా దోచుకుపోతున్న పట్టించుకోకపోవడం, బాధితులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామదాసు ఆందోళన వ్యక్తం చెందారు. అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లు 6 మాసాల్లో డబ్బు రూపంలో గానీ, స్థలాలు, పొలాలు రూపంలో గానీ చెల్లించి బాధితుల కన్నీరు తుడవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలని కోరుతూ నేడు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు "కన్నీటి పాదయాత్ర" నిర్వహిస్తున్నామనితెలిపారు. అనంతరం ధర్నా చౌక్ లో సభ ఉంటుందని, పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలియజేశారు. అగ్రిగోల్డ్ కంపెనీ కారణంగా మోసపోయిన బాధితులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జయప్రదం చేయాలని ఒక ప్రకటన చేశారు.

కిడ్నీలను అశ్రద్ధ చేయొద్దు: మెడికవర్ వైద్యులు

మొదటి పేజీ తరువాయి..

ఈ ఏడాది "మీ మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉన్నాయా.?, ముందస్తు పరీక్షలు చేయించుకోండి, ఆరోగ్యంగా ఉండండి " అనే థీమ్ తో ప్రజలకు కిడ్నీ వ్యాధులపై వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని డాక్టర్ మాధవ్ దేశాయ్ పేర్కొన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు క్రమం తప్పకుండా కిడ్నీ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీరానికి అవసరమైన మంచి నీరు తాగడం, రక్తపోటును, మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవడం, నొప్పిని తగ్గించే టాబ్లెట్స్ ను అధికంగా వాడటాన్ని తగ్గించడం ద్వారా కిడ్నీ రోగాల బారిన పడకుండా ఉండవచ్చునని చెప్పారు. నెల్లూరు మెడికవర్ హాస్పిటల్‌లో కిడ్నీ స్క్రీనింగ్ పరీక్షలు తక్కువ ఫీజుకే చేస్తున్నామని, కిడ్నీ వ్యాధులకు అధునాతనమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, మెడికవర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మాధవ్ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

వాట్సాప్ గవర్నెన్స్‌తో పారదర్శక పాలన

మొదటి పేజీ తరువాయి..

అందిస్తున్న సేవలను ప్రశంసించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పరిపాల నలో పారదర్శకతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోకుండా వాట్సాప్ గవర్నెన్స్ పై గ్రామస్థాయిలో సచివారం ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యేకు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తే క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. 2002లోనే 16 అంకెల యూనిక్ నెంబర్ తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్మార్ట్ అడ్మినిస్ట్రేషన్ కు శ్రీకారం చుట్టారన్నారు. మన మిత్ర వాట్సాప్ నెంబర్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. మనమిత్ర ప్రారంభించిన జనవరి 30వ తేదీ చరిత్రలోనిలిచిపోతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తు దగ్గర నుంచి ట్రైన్ టికెట్ వరకు అన్నింటిని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందే అవకాశమున్న మనమిత్ర ద్వారా రైతులకు అవసరమైన సేవలు పొందు పరచడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మనమిత్ర ద్వారా జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ లో అందుబాటులోనికి రావడంతో ప్రజలకు ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పిందన్నారు. మనమిత్ర యాప్ ఉపయోగిస్తే వ్యక్తిగత సమాచారం చోరీకు గురవుతుందన్న ప్రతిపక్షాల ఆరోపణలకు గట్టి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఇఫ్కో ఛైర్మన్, సీఈవోను కలిసిన ఎంపీ వేమిరెడ్డి

మొదటి పేజీ తరువాయి..

మొదలు పెట్టారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఛైర్మన్ దిలీప్ సంఘాని, ఇఫ్కో సీఈవో డా. ఉదయ్ శంకర్ అవస్థిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఇఫ్కో కిసాన్ సెజ్ కోసం సేకరించిన 2777 ఎకరాల్లో అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం భూమిలో 1900 ఎకరాలు సెజ్ నిమిత్తం, 877 ఎకరాలు డొమెస్టిక్ టారిఫ్ ఏరియా కింద ఉందన్నారు.ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన సహకార సంస్థ అని, వ్యవసాయం, ఇతర పారిశ్రామిక యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఎంతో ఉపకరిస్తుందని ఎంపీ వేమిరెడ్డి చెప్పారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి మెరుగైన నిర్వహణ దృష్టి కోసం ఐకేసెజ్ను ఇఫ్కో ప్రోత్సహిస్తుందన్నారు.స్పెషల్ ఎకనమిక్ జోన్ చట్టం, 2005 ప్రకారం నెల్లూరులో 2009లో బహుళ-ఉత్పత్తి 'కిసాన్ సెజ్ 'ఏర్పాటు అయిందన్నారు. ఇఫ్కోలో పరిశ్రమలకు ప్రధాన అవసరాలైన విద్యుత్, నీరు, భద్రత వంటి వసతులు కల్పించేందుకు రూ. 300 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్, నీరు, మురుగునీటి శుద్ధి కర్మాగారం, అంతర్గత రోడ్లు, తుఫాను నీటి పారుదల వ్యవస్థ, 24 గంటల భద్రత, ప్లగ్ ప్లే సౌకర్యాలతో పాటు 34,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉపయోగానికి అనువుగా ఉన్న కార్యాలయ స్థలం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సిమెన్స్ గమేసా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, 2017లో ఏర్పాటై 150 ఎకరాల్లో కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. అదేవిధంగా హిందుస్తాన్ కోకా కోలా బెవరేజెస్ లిమిటెడ్, తమ యూనిట్ల కోసం 150 ఎకరాలను తీసుకుందని, దీంతోపాటు ఇతర పెట్టుబడిదారులుకంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. జిల్లాలో నైపుణ్యాలున్న యువతకు కొరత లేదని, ఇఫ్కో సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటయితే.. జిల్లాలో వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. స్థానికులకు ఉపాధి మెరుగు పడుతుందని వివరించారు. తద్వారా జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.కాబట్టి ఇఫ్కో సెజ్‌లో తగిన ప్రాజెక్టులు ఏర్పాటు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన వారు.. ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. తప్పకుండా సెజ్ భూములను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ఇరిగేషన్ ఆక్రమణల తొలగింపు ఎప్పుడు.?

మొదటి పేజీ తరువాయి..

పొదలకూరు మండల పరిధిలో ఓ లేఅవుట్ ఏర్పాటు కోసం ఏకంగా కండలేరు ఎడమ కాలువ అలైన్మెంటు మార్చేశారు పొదలకూరు పట్టణ పరిధిలో పొట్టేళ్ల కాలువను పూడ్చేస్తే నేను అధికారులను పంపి రిస్టోర్ చేయించాను లేఅవుట్లలో పిల్లలు ఆడుకునేందుకు, బడి, గుడి, మసీదు,చర్చి కట్టడానికి 10శాతం స్థలం వదలడం లేదు కొన్ని లేఅవుట్లలో మొదట ఓపెన్ స్పేస్ చూపి చివరలో ప్లాట్లుగా మార్చి అమ్మేసుకుంటున్నారు ఓ వైపు రైతుల భవిష్యత్ కు సంబంధించిన కాలువలు అన్యాక్రాంతమవుతున్నాయి.. మరోవైపు ప్లాట్లు కొనుగోలు చేసిన వారి భవిష్యత్ అవసరాలకు అడుగు స్థలం కూడా వదిలిపెట్టకుండా దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ఇరిగేషన్ స్థలాల ఆక్రమణల తొలగింపు విషయంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినా లొంగకుండా అధికారులు విధులు నిర్వర్తించేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి ఈ ప్రక్రియలో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో పాటు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులకు బాధ్యత పెట్టాల్సిన అవసరం ఉంది సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు దీనిపైమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఆక్రమణలు నిజమే నెల్లూరు ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో 67 ఆక్రమణలు జరిగాయని, 18951 ఎకరాల ఆయకట్టు ప్రభావితమవుతున్నట్లు అసెంబ్లీలో అంగీకరించిన మంత్రి ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించి ప్రతి ఆక్రమణ తొలగింపునకు కఠినచర్యలు తీసుకుంటామని సభకు హామీ ఇచ్చిన మంత్రి నిమ్మల వైసీపీ ప్రభుత్వంలో అప్పటి పాలకులు చెప్పినట్టు అధికారులు నడుచుకుని వ్యవస్థలు నిర్వీర్యం చేసినందునే ఇలాంటి పరిస్థితులు తలెత్తాయని వెల్లడిచారు ఇప్పుడు ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి రెండు, మూడు నెలల్లో ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని సభకు మంత్రి రామానాయుడు హామీఇచ్చారు.

లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్

- డాక్టర్ సుజాత డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి సుజాత తెలిపారు. మంగళవారం డిఎంఅం డ్హెచ్‌వో కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (పిసి పిఎన్‌డిటి) అమలుపై జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో సుజాత మాట్లాడుతూ గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై వుందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు 8మంది అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ అధికారుల బృందం జిల్లాలో 31 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరంగా నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించ డమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్య లు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడం, భ్రూణ హత్య లను తగ్గించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్న ఆమె, వైద్యులందరూ ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు ప్రోత్సహించకుండా గర్భస్థ శిశువులకు ప్రాణం పోయాలని కోరారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని, ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయా లని ఆమె సూచించారు.కమిటీ సభ్యులు, ఎన్‌జివోలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వ యంతో పనిచేయాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ పద్మజ,కరీముల్లా, డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పిఎల్ దయాకర్, డెమో కనకరత్నం, ఎన్‌జివోలు కవితారెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'రామచంద్ర నీకు పవన్ కళ్యాణ్‌ని ప్రశ్నించే స్థాయి లేదు'

విశాలాంధ్ర - ముత్తుకూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న పవన్ కళ్యాణ్ను ప్రశ్నించే స్థాయి రామచంద్ర యాదవ్‌కు లేదని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్‌నాయుడు తెలిపారు. సోమవారం జనసేన సర్వేపల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ నిర్వహించినజయహో 12వ ఆవిర్భావ ఉత్సవ జాతర పిఠాపురంలోని చిత్రాడ నందు ఎంతో ఘనంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా అంగరంగ వైభవంగా జరగడం ఆనందంగా ఉన్నదన్నారు.పిఠాపురం ప్రజానీకానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తూ వారికి ఎప్పుడు జనసేన పార్టీ రుణపడి ఉంటుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు.పవన్ కళ్యాణ్ హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో, సనాతన ధర్మం వైపు అడుగులు ముందుకు వేస్తూ కొత్త తరం యువత రాజకీయాల్లోకి రావాలి అనేటువంటి నినాదంతో రాష్ట్ర అభివృద్ధి, దేశ పురోగతి అనేక అంశాలపై దిశ నిర్దేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఏ విధంగానూ గుర్తింపు లేని రామచంద్ర యాదవ్ పవన్ కళ్యాణ్ను ప్రశ్నించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండల నాయకులు పినిశెట్టి మల్లికార్జున్, సందూరి శ్రీహరి, రామిరెడ్డి, మణి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలను నమ్మించి మోసగించిన చంద్రబాబు

వైసీపీ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీసునంద

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నెల్లూరుఅసెంబ్లీ వేదికగా మహిళా సాధికారత గురించి సీఎం చంద్రబాబు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ సునంద మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతు మహిళలను నమ్మించి మోసం చేస్తున్న చంద్రబాబుకు మహిళా సాధికారతపై మాట్లాడే అర్హతే లేదని అన్నారు. జగన్ హయాంలోనే రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక స్వావలంబన సాధ్యపడిందని అన్నారు. ఎన్నికల్లో మహిళలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు వాటిని పూర్తిగా విస్మరించారు. గతంలో వైయస్ జగన్ స్కూళ్లలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు గానూ అమ్మ ఒడి పథకాన్ని తీసుకువచ్చారు. దానిని చూసి కాపీ కొట్టి తల్లికి వందనంను కూటమి పార్టీలు ప్రకటించాయి. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ పథకాన్ని అమలు చేయకుండా నీరుగారుస్తున్నారు. తల్లికి వందనంకు ఏడాదికి వాస్తవానికి రూ.13వేల కోట్లు అవసరం కాగా తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరంకు బడ్జెట్‌లో రూ.8200 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 2024-25 సంవత్సరానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. పొరుగు రాష్ట్రాలను చూసి కూటమి పార్టీలు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రకటించాయి. ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అక్కడి ప్రభుత్వాలు అమలు చేశాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు అవుతున్నా మహిళలకు ఉచిత బస్సు అనే ఊసే ఎత్తడంలేదు. అలాగే ఆడబిడ్డ నిధి పేరుతో 18-60 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్రతినెలా రూ.1500 ఇస్తామంటూ ప్రకటించి, ఈ రోజుకూ వారికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. దీపం పథకంకు కావాల్సింది 4 వేల కోట్లు అయితే బడ్జెట్‌లో కేటాయించింది చూస్తే2439 కోట్లు. రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలెండర్లు ఉన్న బిపిఎల్ కుటుంబాలు 1.48 కోట్లు. ఈ ఏడాది ఒక్క సిలెండర్ మాత్రమే 90 లక్షల కుటుంబాలకు మాత్రమే ఇచ్చారు. యాభై ఏళ్ళకే బీసీ,ఎస్సీ,ఎస్టీ మహిళలకు పెన్షన్ హామీల అమలుకు ఎగనామంపెట్టారన్నారు. కానీ దీనిని ఎక్కడా అమలు చేయడం లేదు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగింటి మహిళల పార్టీ అంటూ చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు రూ.3 నుంచి 10 లక్షల వరకు సున్నావడ్డీ రుణాలు ఇస్తామని అన్నారు. అవి ఎప్పుడు ఇస్తారో చంద్రబాబు ప్రకటన చేయాలి. రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని అన్నారు. మిగిలిన 2.49 కోట్ల మంది ఆడబిడ్డలకు ఎలా న్యాయం చేస్తారని చంద్రబాబును ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు రూరల్ మహిళా అధ్యక్షురాలు బషీర, అంగన్వాడి అధ్యక్షురాలు శాలిని, సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలు శారద, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే అక్రమ నిర్మాణాలకు చెక్

మేయర్ స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: నగర పాలక సంస్థ పరిధిలో జరిగే నూతన భవన నిర్మాణాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రారంభ దశలోనే భవన యజమానులకు తెలియజేయాలని, నిర్మాణం పూర్తయిన అనంతరం కూల్చివేతలతో వారికి తీవ్రమైన ఆస్తి నష్టం చేకూరుతుందని మేయర్ స్రవంతి జయవర్ధన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు సూచించారు. నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని మేయర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డి.టి.సి.పి నిర్దేశించిన నూతన మార్గదర్శకాలపై సచివాలయాల పరిధిలో భవన నిర్మాణ యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందిన భవన యజమానులు నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టేలా అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, భవన నిర్మాణానికి సంబంధించి సెట్ బ్యాక్స్ అనుమతుల ప్రకారం వుండేలా పర్యవేక్షించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా, రోడ్లను ఆక్రమిస్తూ మెట్లు, ర్యాంపుల నిర్మాణం జరగకుండా, వర్షపు నీరు డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించుటకు వీలుగా రూపొందించి, నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసుకునే దుకాణాల మార్జిన్ నిబంధనల ప్రకారం ఉండేలా సరి చూడాలని, అవసరమైన వారికి వేరే ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. నూతన భవనాల నిర్మాణాల అనుమతులకు దరఖాస్తు చేసే సమయంలోనే ఏలాంటి ఉల్లంఘనలు లేకుండా సరి చూసుకోవాలని, నిబంధనలు అతిక్రమించకుండా నిర్మాణాలు జరిగేలా టౌన్ ప్లానింగ్ విభాగం అంతా పర్యవేక్షించాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో డి.సి.పి పద్మజ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, ప్రకాష్, టిపిఓలు, టిపిబిఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని నవాబు పేట గ్రామానికి చెందిన కేశవులకు యాక్సిడెంట్ అయి నెల్లూరు పెద్ద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కేశవులను సేవా భారత్ ఆధ్వర్యంలో రాపూరు ఖండ నవాబు పేట స్థానికులు కార్యావాహ శివ కుమార్, ఖండ సేవ ప్రముఖ్ బ్రహ్మయ్య, నెల్లూరు జిల్లా సహ సేవా ప్రముఖ్ మంచు వేంకటేశ్వర్లు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

104సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని వేపినాపి ప్రాథమిక ఆరో గ్య కేంద్ర సీనియర్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల రాజకుమారి కుమ్మరిగుంట గ్రామంలో 104 కార్యక్రమంలో రోగులను పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. తదనంతరం కండలేరు డ్యామ్ గురుకుల బాలి కల ఉన్నత పాఠశాలను సందర్శించి, పాఠశాల ప్రిన్సిపాల్ భారతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య విద్యని అందించడం జరిగింది. ముఖ్యంగా వడదెబ్బకి గురికా కుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది, పిహెచ్ ఎన్ఎస్‌కె హసీనా, ఏఎన్ఎంలు ఎం బి.లక్ష్మి, శిరీష, ఆశ అమరావతి, పాఠశాల సిబ్బంది నర్స్ గౌరి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని జోరేపల్లి గ్రామానికి చెందిన టి వెంకటమ్మ క్యాన్సర్‌తో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఎస్ఎస్‌టి ఆర్గనైజేషన్ అనంతసాగరం అక్షరాస్య కేంద్రం వారి ద్వారా పిఎం జెజెబివై భీమా పథకం ద్వారా కెనరా బ్యాంక్ సహకారంతో బ్యాంక్ మేనేజర్ షరీఫ్ చేతుల మీదగా మృతి చెందిన ఆమె కుమారునికి రూ.2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అనంతసాగరం సి ఎఫ్ ఐ కౌన్సెలర్లు ఎస్ కె.హబీబున్నీసా మాట్లాడుతూ ఈ బీమా పథకం అప్లై చేసిన ఐదు రోజులకు మృతి చెందిన కుటుంబానికి చెక్కును అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పెంచలయ్య, ఫీల్డ్ ఆఫీసర్ మస్తాన్, ఏ గిరిబాబు, షారుక్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర - మనుబోలు: మండలంలోని కాగితాలపూరు గ్రామంలో పోరంబోకు భూమిని గ్రామానికి చెందిన మధు అనే వ్యక్తి ఆక్రమణ చేయడంతో పంచాయతీ కార్యదర్శి స్పందించి అక్కడికి వెళ్లి విచారించి వెంటనే ఖాళీ చేయాలని కోరడంతో అక్రమ దారుడు తన ఆధీనంలో 50 ఏళ్ల నుంచి ఉందని చెప్పడంతో ప్రభుత్వ పోరంబోకు భూమి ఎలా ఆక్రమిస్తామని చెప్పి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు విచారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఈ పోరంబోకు భూమి ఆక్రమణవిషయంలో వాదోపవాదాలు జరగడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున భూమి ఉండడం విశేషం.

ఉద్యోగం నుంచి తొలగించారని నిరసన

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం జట్లకొండూరు పంచాయతీ లో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర గిడంగుల సంస్థ లో నైట్ వాచ్మన్ గా ఆరు సంవత్సరాలు నుండి పని చేస్తున్న చెముడుగుంట రాజు గోపాల్‌ను ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయం అని టీడీపీ మండల కార్యదర్శి తలారి దేవదానం అధ్యక్షతన గ్రామస్థులక ఆధ్వర్యంలో ధర్నా మంగళవారం కార్యక్రమం చేయడం జరిగింది. దేవదానం మాట్లాడుతూ రాజగోపాల్ 2017 సంవత్సరాల నుండి గౌడౌన్ పునాదుల నుంచి వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటే, ఈ గ్రామం టీడీపీ నాయకుడు మాట విని రాజకీయంగా ఎమ్మెల్యే టీడీపీ కులముకు చెందిన రాజుగోపాల్ ను పనిలోంచి తీసివేయడం అన్యాయం అని తెలియచేసినాడు, రాజుగోపాల్ ను ఉద్యోగం లోకి తీసుకోక పోతే కచ్చితంగ ఉద్యమం ఉధ్రితం చేస్తామని, దేవదానం తెలియచేసినారు, ఆర్ఎం మీద చట్టపరమైన చర్యలు తీసుకునేదానికి కోర్ట్ కి కూడా వెలుతామని తెలియచేసినారు బాధితుడు రాజుగోపాల్ మాట్లాడుతూ నేను పనిలో ఎపుడు ఐన తప్పు చేసాన అని అడగడం జరిగింది. నేను ఆరు సంవత్సరాలనుండి నుండి పని చేస్తుంటే గ్రామ టిడిపి నాయకుల మాటలు విని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి నన్ను తీసివేయడం అన్యాయం అని ఆవేదనని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను ఆమోదించిన సీఎంకు కృతజ్ఞతలు: దూడల పెంచలయ్య

విశాలాంధ్ర - రాపూరు: ఎస్సీ వర్గీకరణ నివేదికను ఆమోదించిన సీఎం చంద్రబాబుకు మాదిగ ఉద్యోగ సమాఖ్య సినియర్ నాయకుడు, మహజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర పైరదాన కార్యదర్శి దూడల పెంచలయ్య కృతజ్ఞతలు తెలిపారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ 30సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ జరగాలని సుదీర్ఘంగా అలుపెరుగని పోరాటం ఫలితంగా మాది గల చిరకాల స్వప్నానికి నాంది పలికిన సీఎంకు యావత్ మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహజన టీచర్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చేమూరు మస్తాన్ మాదిగ, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాకమాని జ్యోతి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గౌర్రి పాటి పీరయ్య, నెల్లూరు జిల్లా అధ్యక్షులు దుగ్గినపల్లి రవిప్రసాద్ పాల్గొన్నారు.

డాక్టర్‌కి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర - కలువాయి: కలువాయి కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాం కుమారి, ఐదు ఏళ్లుగా డాక్టర్‌గా పని చేస్తూ తాజా ఫలితాల్లో, నెల్లూరులోని నారాయణలో పీజీలో సీట్ వచ్చింది, అందువలన, మంగళవారం రోజు రిలీవ్ అయిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డాక్టర్, రాంకుమారి మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాలు అందరూ సహాయ సహ కారాలతో విధులు నిర్వహించనని, ఇప్పుడు ఇక్కడినుంచి వెళ్తుంటే చాలా బాధాకరంగా ఉందని సిబ్బందికి తెలిపారు. ఈ ఆత్మీయ వీడ్కోలులో, డాక్టర్ విజయలక్ష్మి, సూపర్వైజర్ రఘురామయ్య, హెచ్ఈఓ, బాలకొండయ్య, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, డేటా ఆపరేటర్, రవీంద్రరెడ్డి, పీహెచ్‌సి, పరిధిలోని స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

బ్రిడ్జి కింద నీటి నిల్వ.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండలం జట్ల కొండూరు పంచాయతీ లో రైల్వే అండర్ బ్రిడ్జ్ పాస్ వద్ద నీళ్లు ఎక్కువ ఏర్పడి ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ఈ సమస్య వెంటనే ప్రభుత్వం పరిష్కారిం చాలని జట్ల కొండూరు వైయస్ సర్పంచ్ ఆవుల తులసి రామ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇక్కడ నీరు ఏర్పడటం వలన అందులో పాములు కూడా తిరుగుతున్నాయి, చినపిల్లలు, ఆడవారు, వృద్దులు, ఈ నీళ్లలో రావడానికి బయపడుతున్నారు, రైల్వే ట్రాక్ మీద వెళ్లాలంటే బయపడుతున్నారు,కావున రైల్వే అధికారులు నీటిని లేకుండ కాలువలు తీసి ప్రజలకు ఇబంది లేకుండ చేయవలసిందిగ కోరుచున్నాం,

రోడ్డెక్కిన విద్యుత్ మీటర్ రీడర్స్

- న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కందుకూరు డివిజన్ లో విద్యుత్ డిపార్ట్మెంట్ లో పనిచేసే మీటర్ రీడర్స్ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం దగ్గర మంగళవారం ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్స్ రీడర్స్ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మీటర్ రీడర్స్ కార్యదర్శి కుంచాల సిద్దయ్య మాట్లాడుతూ మేము గత 10 - 15 సంవత్సరాలనుండి విద్యుత్ డిపార్ట్మెంట్లో మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్నాము అయితే ఇప్పుడు మా ఉపాధికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రభుత్వము స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు అని, వాటి వల్ల మాకు ప్రమాదం పొంచి ఉందని స్మార్ట్ మీటర్ కి సిమ్ సిస్టం పెట్టడం వల్ల నెలనెలా ప్రతి ఇంటికి తిరిగి రీడింగు తీసే పనిలేదని వాపోయారు. ఇన్నాళ్లు సంస్థకు సేవలు చేయటంలో వెన్నుముక లాగా ఉన్నామని, నేడు అటువంటి వెన్నుముక విరిగిపోయే పరిస్థితిలో ఉందని వాపోయారు. మా సమస్యను పలుసార్లు ప్రభుత్వం దృష్టికి వినతి పత్రాల ద్వారా తీసుకెళ్లామని, అయినా ఎటువంటి స్పందన లేదన్నారు. ఇప్పటికే కేటగిరి 2 అన్నిటికీ స్మార్ట్ మీటర్లు బిగిచ్చేసారని దీనివల్ల పొమ్మన్నకనే పొగ పెట్టినట్టు మా పరిస్థితి తయారు అయిందని అందువల్ల మేము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. విద్యుత్ డిపార్ట్మెంట్లో మమ్మల్ని తీసుకోవాలని, నెల శాలరీలు ఇవ్వాలని, ఎస్కో అకౌంట్ ద్వారా జీతాలు ఇవ్వాలని తదితర డిమాండ్ల ద్వారా మా పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. మా సమస్య పరిష్కారం కానీ ఎడల ఈనెల 20వ తేదీన జిల్లా ఎస్ ఈ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని, 24న కలెక్టర్ కి వినతి పత్రం, 27న సిఎండి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పటికీ మా సమస్య పరిష్కారం కాకపోతే ఏప్రిల్ 1వ తేదీ నుంచి రీడింగ్ తీయకుండా సమ్మె బాట పడతామని, 4వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. మా సమస్య తీరేంతవరకు విజయవాడలో సమ్మె విరమించేది లేదని అన్నారు. కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బి. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వము తీసుకొచ్చిన స్పాట్ మీటర్ల వల్ల సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ విద్యుత్ డిపార్ట్మెంట్లో సేవలందిస్తూ వచ్చారని, నేడు ప్రభుత్వం తీసుకొచ్చిన స్మార్ట్ మీటర్ వల్ల వీళ్ళ బతుకులు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది అని అన్నారు. విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యను వెంటనే పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఉద్యమం జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. మాలాద్రి, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు డి.శ్రీను, డివిజన్ కోశాధికారి జే. రాము, రీడర్స్ టి.శివ, మల్లికార్జున, వంశీకృష్ణ, మధు కుమార్, నరేష్, సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలంలోని చుండి ఆదర్శ పాఠశాల /కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం నకు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు ఈ నెల 17వ తేదీ నుండిమే నెల 22తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖా స్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ తెలిపారు. వారు మాట్లాడుతూ మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వముచే గుర్తింప బడిన పాఠశాలలో పదవ తరగతిలో సాధించిన మార్కుల మెరిట్, రిజర్వేషన్ నిబంధన ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని,ప్రవేశ పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టి వారికి 150 రూపాయలు, ఓసి, బీసీ వారికి 200 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ పీజును ఈ -సేవా మరియు ఏపీ ఆన్ లైన్ (హెచ్‌టీటీపీఎస్:// ఏపీఎంఎస్. ఏపీసీఎఫ్ ఎస్ఎస్.ఇన్) ద్వారా చెల్లించి ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు,ఫొటో, స్టడీ సర్టిఫికెట్ జెరాక్స్ కాపీలను పాఠశాల యందు ప్రిన్సిపాల్ అందజేయాలని అన్నారు. మరిన్ని వివరాలకు 8184854200, 8070551 521, 9440929729 సంప్రదించాలని అన్నారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

డిగ్రీ కళాశాలలో అమరజీవి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు: రాపూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్స్ పాల్ హనుమంతు రావు ఆధ్వర్యంలో అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు 125వ జయంతి వెడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి సిబ్బందితో ఘన నివాళులు అర్పించారు. ఆనంతరం విద్యార్థుల కు తెలియజెస్తూ అమరజీవి త్యా గాలని మద్రాసుల నుంచి ఆంధ్ర రా ష్ట్రం ఏర్పడే విధంగా 58 రోజులు నిరాహార దీక్ష చేసి తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ గా ఏర్పడింది తెలుగు ప్రజల ఆత్మగౌరవం పరిచయం చేసి దేశంలో నిరవధిగా నిరాహార దీక్షతో ప్రాణ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి నెల్లూరుజిల్లా వాసి శ్రీ పొట్టి శ్రీరాము లని, ఆయన త్యాగాలను మరవలేనివని, ఆయన చేసిన త్యాగాలను గుర్తుగా హైదరాబాదులో తెలుగు యూనివర్సిటీని శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీగా చేయడం జరిగిం దని తెలియజెసారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల జన సేన వీరమహిళా మండలి అధ్యక్షురాలు కొండాపురం కస్తూరి మండలంలో చెస్తున్న సేవలకు కస్తూరిని శాలు వా తో పుష్ప గుచ్చంలు అంది జెసి ఘనం సత్కారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు, లెక్చరర్లతో సిబ్బందితో, విద్యార్థులతో ఘనంగా సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

విశాలాంధ్ర - వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు బడేవారిపాలెం మధ్యలో జాతీయ రహదారిలో ఉదయం యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వలేటివారిపాలెం మండలం సింగమనేని పల్లి గ్రామానికి చెందిన బాశం వెంకటేశ్వర్లు కుమారుడు బాశం దినేష్(20) ఇంజనీరింగ్ చదువుతున్నాడు. పోకూరు నుండి కందుకూరు పోవు సందర్భంలో కారును తప్పించబోయి ఎదురుగా వస్తున్నటువంటి ఆటోను ఢీ కొనడంతో దినేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాడీని పోస్టు మార్టం నిమిత్తం కందుకూరు ఏరియా వైద్యాశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వాతీ నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రంలో మంగళవారం శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం గం.4 స్వామి వారికి పంచామృత అభిషేకం, చందన అలంకారం తదనంతరం గం.9. వార్లకు మూల మంత్ర నృసింహ యాగం, గం.11 శ్రీవార్లకు కళ్యాణోత్సవం, సాయంత్రం గం. 6లకి బంగారు గరుడసేవ క్షేత్రోత్సవం ఆలయ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళవాయి ద్యాల నడుమ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.

మనోహర్ దాస్‌పై క్రిమినల్ కేసు నమోదు చెయాలి: నెల్లూరు క్రీస్తు దళం

విశాలాంధ్ర - నెల్లూరు బ్యూరో: మత విద్వేషాలు రెచ్చగొడుతున్న మనోహర్ దాస్ పై క్రీస్తు దళం ఫిర్యాదు నెల్లూరు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్న రాధా మనోహర్ దాస్ పై నెల్లూరు క్రీస్తు దళం సభ్యులు నాలుగవ నగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇటీవల సోషల్ మీడియాలో క్రీస్తు విగ్రహాలపై మూత్ర విసర్జన చేయాలని మరియు పాస్టర్లను జైలుకు పంపాలని చేసిన వ్యాఖ్యలకు ఖండిస్తూ అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని 4వ నగర సీఐ రోశయ్య కు క్రీస్తు దళం సభ్యులు పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బర్న బాస్,ఊరందూరు సురేంద్రబాబు,డాక్టర్ రాజశేఖర్ దాసరి, పాస్టర్స్ ఐ ఎస్ బెన్ హర్ బాబు,యేసు రత్నం, ,శశి,సంతోష్,జాషువా,జాన్ సన్,ఎజ్రా,సతీష్,సాగర్, రమణయ్య, ప్రభు కుమార్, పీటర్,లాయర్ కమల్ ఫిలిప్స్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున పాల్గొని రాజ్ కుమార్ చౌదరి కి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరించి బొకేలను అందజేశారు. భారీ కేకు ను కట్ చేయించి అందరికీ పంచి పెట్టారు. తెలుగు తమ్ముళ్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తన పై చూపిన అభిమానానికి రాజ్ కుమార్ చౌదరి ధన్యవాదములు తెలిపారు.

బాలికల చేత వెట్టి చాకిరి తగదు

- చర్యలు లేకుంటే ధర్నా చేపడతాం - ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని బాలికాసగనంలో బాలికల చేత వెట్టి చాకిరి చేస్తున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఏఐ వైఎఫ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. బాలిక సదనంలో ఉన్న అధికారులపై పలుమార్లు ఫిర్యాదులు అందిన ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం సరికాదని వారు హెచ్చరించారు. నిన్న ఒక ప్రముఖ పత్రికలో వచ్చిన వార్త కథనం కు నెల్లూరు నుండి జిల్లా అధికారులు బాలికాసధనంలో మంగళవారం విచారణ చేపట్టారు అయితే జిల్లా అధికారులతో బాలికాసధనం అధికారులు మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం అందిందని వారు తెలిపారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు బాలికాసదనముకు వెళ్లిన లోనికి అనుమతించకుండా ఏమైనా ఉంటే ఐసిడిఎస్ కార్యాలయానికి రావాలని చెప్పటంతో పలు అనుమానాలకు దారితీస్తుందని వారు ఆరోపించారు. బాలికల చేత వెట్టిచాకిరి చేపిస్తున్న వారిని వెంటనే సస్పెండ్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ధర్నా చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. వెట్టిచాకిరి చేపిస్తున్న వారిపై చర్యలు తీసుకునేం తవరకు మరింత కార్యాచరణ రూపొందించుకొని పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రకటన ఇచ్చిన వారిలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా కార్యదర్శి మస్తాన్, ఏఐఎస్ఎఫ్ ప్రకాశం జిల్లా నాయకులు పవన్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు యర్రంశెట్టి ఆనందమోహన్, అధ్యక్ష కార్యదర్శులు చేవూరి దుర్గాప్రసాద్, బొజ్జ చంద్రమోహన్‌లు ఉన్నారు.

అన్నదాతల అర్థనాదాలు పట్టని ప్రభుత్వం

విశాలాంధ్ర - ముత్తుకూరు: అన్నదాతలు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేక ఆర్తనాదాలు చేస్తుంటే ఓటమి ప్రభుత్వానికి పట్టడం లేదని సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని దమ్మాయిపాళెం పంచాయతీ పోతునాయుడు దిబ్బ గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పండించిన పంటను అమ్ముకోలేక అవస్థలు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలంటూ, ప్రకటనలకే పరిమితమవుతున్నాయి తప్ప, ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టే నాధుడే కరువయ్యారన్నారు. ధాన్యం ధరలు రోజురోజుకీ దిగజారడంతో, తమ పరిస్థితి దయనీయంగా మారుతుందని రైతు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత సంవత్సరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పుట్టి (850 కేజీల) ధాన్యం 24వేలకు అమ్మితే, నాడు 15 వేలకు అమ్ముకోవల్సిన దుస్థితి ఏర్పడిందంటూ రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, జడ్పీటిసి సభ్యులు బందెల వెంకటసుబ్బయ్య, నాయకులు నెల్లూరు శివప్రసాద్, దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, పాముల సీనయ్య, భాస్కర్ రెడ్డి, తేజ రెడ్డి, జానకిరామ్ రెడ్డి, చెంగారెడ్డి, రాగాల వెంకటేశ్వర్లు, కట్ట సుబ్బయ్య, అశోక్ కుమార్ రెడ్డి, మురళి, సర్పంచులు హారతి, కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషా, మూగ కీర్తి, మస్తాన్, జమీల్ భాష, సుబ్రహ్మణ్యం, బషీర్ తదితరులు పాల్గొన్నారు.